సేవాలాల్ మహరాజ్ ఆదర్శప్రాయుడు

గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం బంజారులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగ్ బండారో కార్యక్రమంలో భాగంగా సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బంజారా సమాజాన్ని జాగృతం చేయడానికి కృషి చేసిన సేవాలాల్ ఆదర్శప్రాయుడని, ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకుడని కొనియాడారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ఐచ్ఛిక సెలవు ప్రకటించడం అభినందనీయమన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ రూరల్: శనిగపురం గ్రామంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్


మహబూబాబాద్: చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న కిషన్ నాయక్


గార్ల: పూజలో పాల్గొన్న టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈరునాయక్, తదితరులు


బయ్యారం: వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, తదితరులు


మహబూబాబాద్ అర్బన్: పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో..


మహబూబాబాద్ రూరల్: పూజల్లో పాల్గొన్న బానోత్ శంకర్ నాయక్


కేసముద్రం: మార్కెట్ ఆవరణంలో సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


తొర్రూరు: ర్యాలీ నిర్వహిస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు


మరిపెడ రూరల్: భోగ్ బండారోలో పాల్గొన్న బంజారులు


చిన్నగూడూరు: ప్రత్యేక పూజలు చేస్తున్న గిరిజన నాయకులు


గూడూరు: బస్టాండ్ సెంటర్‌లో..


కురవి: బాల్య తండాలో..


డోర్నకల్: ఆలయంలో భోగ్ బండారో పూజలు..

క్లుప్తంగా

విధుల్లో చేరిన డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు

సాక్షి ఎఫెక్ట్..

గార్ల: 'ఒక డాక్టర్ ఇద్దరు స్టాఫ్‌నర్సులు' అనే శీర్షికన 2రోజుల క్రితం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. వైద్యశాఖలో డిప్యుటేషన్లు రద్దు కావడంతో గార్ల సీహెచ్‌సీలో పని చేస్తున్న 9మంది డాక్టర్లు, 14 మంది స్టాఫ్‌నర్సులు ఒకేసారి మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి వెళ్లిపోయారు. దీంతో వైద్యశాఖలో కౌన్సిలింగ్ పూర్తయ్యేంత వరకు పాత స్థానాల్లోనే విధులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించడంతో గురువారం డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు విధుల్లో చేరారు.

పరికిపండ్ల అశోక్‌కు జాతీయ పురస్కారం



మహబూబాబాద్ అర్బన్: కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో బైక్ యాత్ర ద్వారా హోమియోపతి మందులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసినందుకు గాను డాక్టర్ పరికిపండ్ల అశోక్‌కు హోమియోపతి జాతీయ పురస్కారం అందజేశారు. హైదరాబాద్‌లోని సత్యనిలయంలో జరిగిన జాతీయ హోమియోపతి సెమినార్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషియన్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తన్వీర్ హేసేన్, ప్రధాన కార్యదర్శి సుధాన్షు ఆర్యల చేతుల మీదుగా జాతీయ పురస్కారం అందజేశారు.

సమ్మెకు మద్దతుగా నిలుస్తాం..



తొర్రూరు: కార్మికుల హక్కుల కోసం ఈనెల 16న చేపట్టే సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ లోకం అండగా నిలుస్తుందని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. కార్మికుల సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గురువారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం ఎదుట యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రతినిధులు బుదారపు శ్రీనివాస్, నరేందర్, భిక్షపతి, కొలుపుల శ్రీనివాస్, ఐలయ్య, యాకు, సైదులు, శ్రీనివాస్, బాలాజీ పాల్గొన్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



నెహ్రూసెంటర్: వైద్యారోగ్యశాఖ ఎన్‌హెచ్‌ఎం కింద పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రుక్ముద్దీన్, బి.వసంత అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ అంబరీషకు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సామిత్, శ్రీనివాసరావు, రవి, అశోక్, నీలిమా, శ్వేత, ఉమాకర్, శేషు పాల్గొన్నారు.

పద్మశాలి కమ్యూనిటీ భవనం ప్రారంభం



బయ్యారం: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనంను గురువారం బయ్యారంలో జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పోపా కమిటీ గౌరవాధ్యక్షుడు అశోక్, ఐలయ్య, ఎంపీటీసీ శైలజ, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజు, హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు గనె యాదగిరి, సీఆర్‌పీలు సుల్తానా, స్వాతి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభంలో ఉందని, బడ్జెట్‌లో 30శాతం నిధులు విద్యకు కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రస్తావనే లేకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, సుమంత్, చరణ్, పండు, శ్రావణి, మహేశ్వరీ, కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

పెద్దవంగర: గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య పనులను పూర్తి చేసి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చుదిద్దురోవాలని ఎంపీడీఓ వేణుమాధవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించిన ఫొటో క్యాప్చరింగ్ పరిశీలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. బహిరంగా మలవిసర్జన రహిత గ్రామాల ఏర్పాటుకు ప్రజలు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఓ రమణాచారి, జీపీ కార్యదర్శి వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

చిన్నగూడూరు: మద్యం తాగి వాహనాలు నడుపరాదని ఎస్సై రూప్సీ వాహనదారులకు సూచించారు. గురువారం మండల కేంద్రం శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా విధించి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలన్నారు. అనంతరం వాహనదారుల ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన వాహనపత్రాలు లేని. మద్యం తాగి వాహనం నడిపిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేటి బంద్‌ను జయప్రదం చేయాలి

నెహ్రూసెంటర్: దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా నేడు జిల్లా బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మండల వెంకన్న పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బి.అజయ్‌సారథిరెడ్డి, ఆకుల రాజు, జగ్గన్న, ఐలయ్య, పెరుగు కుమార్, హెచ్.లింగ్యా, నవీన్, వీరయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

సమ్మెకు యూఎస్‌పీసీ మద్దతు

మహబూబాబాద్ అర్బన్: దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో భాగంగా నేడు జరగనున్న బంద్‌కు యూఎస్‌పీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని యూఎస్‌పీసీ ఎస్.మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గురువారం సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కవిత, యాకుబ్, రమేష్, ప్రభాకర్,హుస్సేన్, ప్రభాకర్, ప్రవీణ్, ఉపేందర్, శ్రీనివాస్, విద్యాసాగర్, రాజశేఖర్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలతో మధ్య తరగతి ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు ఆలకుంట్ల సాయిలు అన్నారు. నేడు జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని గురువారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తొట్టి హరీశ్, నాగన్న, యాకన్న, అనసూయ, లలిత, విమల, వెంకటయ్య, మల్లయ్య పాల్గొన్నారు.


నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

సమ్మెను జయప్రదం చేయాలి

బయ్యారం: మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని పలు కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో బయ్యారంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఐలయ్య, రాజన్న, వెంకటేశ్వర్లు, సూర్యం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రఘువీర్‌రెడ్డి

మరిపెడ రూరల్: మండలంలోని బోట్యతండా గ్రామ పంచాయతీ పరిధి జమ్మికుంటతండాలోని అంతర్గత రహదారి సీసీ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.5లక్షల నిధులు మంజూరు కాగా, తండాలోని 120 మీటర్ల అంతర్గత రహదారికి సీసీ నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి వీరభద్రం, తాజుద్దీన్, లింగారెడ్డి, సిరాజ్, గుగులోతు రవి, కొండం దశరథ, రమేష్, మనోజ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం స్ఫూర్తితో పోరాడుదాం

మహబూబాబాద్ రూరల్: కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ కులవృత్తి చేతివృత్తుల సంఘాలను ఏర్పాటు చేసి వారికోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తండా సతీష్ గౌడ్ అన్నారు. మండలంలోని ముడుపుగల్ గ్రామంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించి, సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గీత కార్మికులు శ్రీనివాస్, దశరథ, వెంకటయ్య, లింగయ్య, వేముల కృష్ణ, జెరిపోతుల వెంకటేష్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ


కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సమక్షంలో మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్య మౌనిక, సురేందర్ దంపతులు గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు సీత్లా తండా ఎంపీటీసీ వాంకుడోత్ రోజానాగరాజు, మల్యాల ఎంపీటీసీ బాదావత్ బద్రిచంద్రు దంపతులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి దేవరం ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, నాయకులు లాలావత్ రమేష్, సుందర్, మురళీ, ఎంపీటీసీలు తోట యాకాంబ్రం పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. అమ్మపాలెం గ్రామానికి చెందిన చావగంటి రాము (45) డోర్నకల్ రైల్వే జంక్షన్ పరిధిలో పాయింట్స్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నొప్పి ఎక్కువ అవడంతో గురువారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాముకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పతికి తరలించినట్లు ఏఎస్సై కోటేశ్వర్‌రావు తెలిపారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

దంతాలపల్లి: గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీఓ వివేక్రమ్ అన్నారు. గురువారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత నెలకొల్పడమే లక్ష్యంగా మండల వ్యాప్తంగా అన్నిగ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, గ్రామస్థాయిలో ఉన్న సిబ్బంది అలసత్వం వహించకుండా పనులను చేపట్టాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీఓను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సృజన, కారోబార్ వెంకన్న, తండా రాములు, కారుపోతుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీఓను సన్మానిస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

బాలిక అదృశ్యం.. కేసు నమోదు

గార్ల: పదో తరగతి బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.జీనత్‌కుమార్ గురువారం తెలిపాడు. ఎస్సై తెలిపిన వివరాలు.. గార్ల మండలం చంద్రగిరి గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న బాలిక ఈనెల 14వ తేదీన తల్లితండ్రులతో కలిసి ఆరుబయట నిద్రిస్తోంది. ఉదయం బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు బంధువుల ఇళ్లలో వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

అంతర్గత మార్కుల పరిశీలన



మరిపెడ రూరల్: ప్రభుత్వ ఆదేశాలనుసారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తానంచర్ల, సెయింట్ అగస్టీన్, భారతి విద్యామందిర్, వీరారం ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు అనంతరావు, రామ్మోహన్, వెంకన్న, తనిఖీ బృందం విద్యార్థుల అంతర్గత మార్కులను గురువారం పరిశీలన చేశారు. అదేవిధంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అనిత, లక్ష్మీ నిర్మల, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రాన్సా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు కమిషనర్‌కు శుభాకాంక్షలు

మరిపెడ రూరల్: వరంగల్ జిల్లా అడిషనల్ కమిషనర్, అడ్మిన్‌గా బాధ్యతలు చేపట్టిన బంజారుల ముద్దుబిడ్డ ఇస్లావత్ రాగ్యానాయక్‌కు మండలంలోని మూలమర్రితండా యువనాయకుడు తేజావత్ భరత్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు రమేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రేణుకాచౌదరికి సన్మానం



బయ్యారం/గార్ల: రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా పేరు ఖరారైన కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరిని కాంగ్రెస్ మండల నాయకులు గురువారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకుడు కిషన్‌నాయక్, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, వడ్లమూడి సురేష్, రేల ఆగిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్త్రీశక్తి అవార్డు గ్రహీత శంషాద్‌బేగం, టీపీసీసీ సభ్యుడు రావూరి వెంకట్రామయ్య, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



డోర్నకల్: విద్యుదాఘాతంతో మృతి చెందిన రాముతండా మాజీ ఉపసర్పంచ్ లకావత్ సోమ్లా (59) కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. లకావత్‌తండాకు సోమ్లా బుధవారం తన వ్యవసాయ బావి సమీపంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నూనావత్ భద్రునాయక్, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఆంగోత్ హరీశ్‌నాయక్, శంకర్‌నాయక్, గోపి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో మేక(భూమి) సునీల్‌రెడ్డి తండ్రి సంజీవరెడ్డి దశదిన కర్మల సందర్భంగా బాధిత కుటుంబసభ్యులను బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నాయకులు గురువారం పరామర్శించారు.

మట్టి నమూనాల సేకరణ

డోర్నకల్: అమరావతి–నాగపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులకు సంబంధించి గురువారం మట్టి నమూనాలను సేకరించారు. బోధి టెక్నో క్రాఫ్ట్స్ కన్సెల్టెన్సీ ప్రతినిధులు భూపరీక్షలు నిర్వహించారు.

నివాళి

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు గాజుల రమేష్ (45) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఆయన మృతికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కాయిత రాంబాబు, మండల ఉపాధ్యక్షుడు ముత్తయ్య నివాళులర్పించారు.

'లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం'

నర్సంపేట : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల క్లస్టర్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రభారి సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ చెప్పారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ ప్రవాస యోజన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



మరిపెడ రూరల్: వీరారం గ్రామ అభివృద్ధిలో గ్రామస్తులంతా భాగస్వాములు కావలని వీరారం గ్రామ ప్రత్యేక అధికారిని, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనిర్మల అన్నారు. మండలంలోని వీరారం రైతు వేదికలో గ్రామ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారిని మాట్లాడుతూ.. గ్రామంలో నెలకున్న సమస్యలను తక్షణమే పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర జిక్కినారాయణ, కార్యదర్శి రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.